## పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,జనవరి5,ప్రభాతవార్త: పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని విఠంరాజుపల్లి వీరపనేనినగర్ నందు ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా చీఫ్‌విప్ జీ.వీ,వినుకొండ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వీరపనేని యలమందరావు హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై జీ.వీ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురుషుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు వారికి రాజ్యాధికారం చేరువ చేసిన ఘనత కూడా ఒక్క ఎన్టీఆర్‌కు మాత్రమే దక్కిందని కొనియాడారు. నేడు రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన చేస్తున్నారని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలోని పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి కార్యకర్త,అభిమాని సైనికునిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి కమిటీ నాయకులు పల్లె పున్నయ్య,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండ ప్రజలు అర్బన్ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి: జీ.వీ

వినుకొండ,జనవరి5,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గ ప్రజలు గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరారు. పట్టణంలోని లాయర్‌స్ట్రీట్ నందు ఏర్పాటు చేసి అర్బన్ బ్యాంకు 21వ బ్రాంచ్ సేవలను జీ.వీ సోమవారం ప్రారంభించారు. జీ.వీ మాట్లాడుతూ 70ఏళ్ల చరిత్ర గల అర్బన్ బ్యాంకు సేవలు వినుకొండలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు,చిరు వ్యాపారులకు బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకొని ఆర్థికపురోభివృద్ధి చెందాలని చెప్పారు. బ్యాంకు ఛైర్మన్ శ్రీనివాసయాదవ్ అహర్నిశలు శ్రమిస్తు బ్యాంకు ప్రగతికి కృషి చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్,జనసేన నాయకులు నాగశ్రీనురాయల్,బ్యాంకు అధికారులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

ఈపూరు,జనవరి5,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియలో భాగంగా మండలంలోని వనికుంట గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాప్రభుత్వ చీఫ్‌విప్,స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరయ్యారు. రీసర్వే పూర్తయిన రైతులకు,ప్రజల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. జీ.వీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోయి రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన ఈ పాస్ పుస్తకాలు రైతులకు కొండంత అండగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

వినుకొండ,జనవరి5,ప్రభాతవార్త: రాజకీయాలకు అతీతంగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా వినుకొండ నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు తమ రోజువారి దినచర్యలో భాగంగా నడకకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు జీ.వీ



దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన జీ.వీ శివశక్తి ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందజేశారు. జీ.వీ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుందని,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వనుందని దరఖాస్తు చేసుకున్న ఇళ్ల స్థలాలు త్వరలో ఇవ్వటం జరుగుతుందని అందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధమవుతుందని అన్నారు. కూటమి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య విస్తరణ అధికారులకు ఫిక్స్డ్ ట్రావెలింగ్ అలవెన్స్ వచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయండి

క్రోసూరు, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం కార్యదర్శి రామరాజు మరియు పల్నాడు జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం సహా అధ్యక్షులు శిఖా శాంసన్ విజ్ఞప్తి ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం తరఫున సోమవారం వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ను విజయవాడలోని వారి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సంఘం తరఫున ఫిక్స్డ్ ట్రావెలింగ్ అలవెన్స్ ఆరోగ్య విస్తరణ అధికారులకు వచ్చే విధంగా ఉత్తర్వులు సరి చేయవలసినదిగా వారు కోరారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పదోన్నతులు కల్పించవలసిందిగా శిఖా శాంసన్ కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ఫిక్స్డ్



ట్రావెలింగ్ అలివేన్స్ (ఎఫ్ టి ఏ) ఆరోగ్య విస్తరణ అధికారులకు వచ్చే విధంగా ఉత్తర్వులను పరిశీలిస్తామన్నారు అలాగే ఆరోగ్య విస్తరణ అధికారులకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు గా పదోన్నతుల ప్రక్రియ కు మ్యాపింగ్ జరుగుతున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం కార్యదర్శి రామరాజు, పల్నాడు జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం సహా అధ్యక్షులు శిఖా శాంసన్, గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, వి విజయ శంకర్, దుర్గాప్రసాదులు తదితరులు పాల్గొన్నారు

# పల్నాడు జిల్లా వార్త



## ఫిబ్రవరి లో భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం

యడ్లపాడు, జనవరి 5, ప్రభాతవార్త : నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ మరియు వేదిక(తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం) సంయుక్త సారథ్యంలో భారత రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో ఫిబ్రవరి 6 7 8 9 10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు తెలిపారు . ఎడ్లపాడు గ్రామంలో తన స్వగృహం లో పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరిస్తూ తెలుగుతనాన్ని తెలియజేస్తూ ప్రజా సమస్యలే ఇతివృత్తంగా తెలుగు నాటక రంగాన్ని ఎలుగెత్తి దశ దిశల వ్యాప్తింప చేయడానికి తెలుగు నాటక రంగాన్ని మున్ముందుకు తీసుకెళ్తూ నాటి సంప్రదాయాన్ని నేటి సాంకేతికత పరిజ్ఞానంతో నూతన కల్చరల్ పాలసీ విధానాన్ని అవలంభిస్తూ రేపటి ప్రయోగాలకు శ్రీకారం చుట్టేదే వేదికని, నూతన నటులను తయారు చేయడం కొత్త దర్శకులను ప్రోత్సహించడం నూతన రచనలను ఆహ్వానించడం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ఏర్పడింది వేదిక అన్నారు. కళ కళ కోసం కాదని ప్రగతి కోసమని అన్న నినాదాన్ని చాటి చెబుతూ తొలిగా తెలుగు రాష్ట్రాలలో అనేక కళాపరిషత్తులను ఏకం చేసి ఒకటిగా ఏర్పడిందే వేదిక అన్నారు. దానిలో భాగంగా నాటకం గొప్పతనాన్ని కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా భారత రంగ్ మహోత్సవం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ తో వేదిక భాగస్వామియ్యే, అంతర్జాతీయ నాటకాలను తెలుగు నాటక కళాభిమానుల ముందుకు తీసుకొస్తూ గుంటూరులో ప్రదర్శించడానికి సిద్ధమైందని తెలిపారు.



## వికసిత్ భారత్‌పై గ్రామ సభ ఏర్పాటు

యడ్లపాడు, జనవరి 5, ప్రభాతవార్త : ఎడ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం వికసిత్త భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ కారుచోళ హేమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు వికసిత్త భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ గా పేరు మార్పు చేసినందున మరియు సదరు పథకము నందు వందరోజుల పని దినాలకు బదులు 125 రోజులు పని దినాలు కల్పించుట మరియు కూలీల మస్టర్ను సాంకేతికతతో నిర్వహించడం పూర్తిపారదర్శకతతో పథకాన్ని ప్రజల్లోకి వారి సౌకర్యార్థం మరింత ముందుకు



తీసుకువెళ్లడం గురించి వివరించినారు ..అనంతరం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీలు గ్రామ సభ కూడా నిర్వహించినారు దీని విషయమై పంచాయతీ కార్యదర్శి బాపిరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గురించి ప్రజలందరూ కూడా ఏ విధముగా తమ ఇళ్లలోంచి వచ్చిన చెత్తను మురికి కాలువలలోను ఊరి బయటను రోడ్ల పక్కన వేయకుండా సరియైన విధముగా క్లాత్ మిత్రుల రిక్షాలకు పంచాయతీ వారి ట్రాక్టర్ గాని ఇవ్వడం ద్వారా మరియు గ్రామ ప్రజలందరూ కూడా బిన్ను బ్యాగ్ పద్ధతిని పాటిస్తూ పొడి చెత్తను నిల్వచేసి ప్రభుత్వం వారి స్వచ్ఛ రథమునకు ఇవ్వడం ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపినారు దీనివల్ల గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా ఉంటాయని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హరిబాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి హేమలతదేవి, డిప్యూటి ఎంపీడీవో జాకీర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాపిరాజు, ఎడ్లపాడు సచివాలయాల కు డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ సుందర్ రావు క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ ఫ్రాంక్లిన్ మరియు గ్రామ పెద్దలు రాఘవయ్య, పోపురి నాగేశ్వరరావు, మొదలగువారు హాజరైనారు ఈ గ్రామ సభకు ప్రత్యేక అధికారిగా డివిజనల్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారైన ఇ బూసి రెడ్డి విచ్చేసారు.

## 12న మాచర్లలో తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు

మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను మాచర్లలో ఈ నెల 12న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో 23వ తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు మనమూ పాడుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధ్యక్షులు డా॥ గుర్రం రాజశేఖరరెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.8 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతి రూ.3 వేలు, మరో పది మందికి రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే గాయనీ గాయకులు 12వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు జరిగే పరిశీలనలో ఎంపికైన వారు మాత్రమే అదే రోజు సాయంత్రం జరిగే పోటీలకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా సాంస్కృతిక శాఖాధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలాసనరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు డా॥ రాజశేఖరరెడ్డి తెలిపారు. పాల్గొనడానికి ఎలాంటి ఎంట్రీఫీజు, వయోభేదం లేదన్నారు. ప్రతిపాటకు సంగీత సహకారం ఉంటుందని, ఉచిత భోజన సదుపాయం కలదన్నారు. పూర్తి వివరాలకు కమలాసనరావు 9441065681 ఫోన్ నంబర్లో సంప్రదించాలన్నారు.



## గ్రామ సభలో ప్రశ్నల వర్షం: అచ్చంపేట సర్పంచ్‌కు వినతి

అచ్చంపేట, జనవరి 5, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం అచ్చంపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా, గ్రామంలో నెలకొన్న పలు కీలక సమస్యలపై గ్రామస్థుడు షేక్ సైదా కమల్ సర్పంచ్‌కు వినతి పత్రం సమర్పించి స్పష్టత కోరారు. గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అత్యవసరమైన అంశాలను గ్రామ సభలో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.శ్మశాన వాటికలు దుర్భర స్థితిలోగ్రామంలోని శ్మశాన వాటికల వద్ద చెత్తను పడేయడం వల్ల కుక్కలు, పందులు అధికంగా సంచరిస్తూ అపరిశుభ్ర వాతావరణం ఏర్పడిందని కమల్ పేర్కొన్నారు. స్మశానాల్లో లైటింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల సాయంత్రం జరిగే అంత్యక్రియలకు ప్రజలు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికలకు ప్రహరీ గోడలు లేకపోవడం వల్ల పందుల సంచారం పెరిగి, మత విశ్వాసుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పడమట బజార్‌లో సమస్యల పరంపరపడమట బజార్‌లోని ఎలిమెంటరీ స్కూల్ పక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.అలాగే అక్కడి డ్రైనేజ్ వ్యవస్థ అధ్వాన్నంగా ఉండటంతో దోమల బెడద పెరిగి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని తెలిపారు.అక్రమ చర్చి నిర్మాణంపై అభ్యంతరంపడమట బజార్ ప్రాంతంలో ఎలాంటి అధికార అనుమతులు లేకుండా అక్రమంగా చర్చి నిర్మాణం జరుగుతోందని కమల్ ఆరోపించారు.ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతంలో ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా నిర్మాణం జరగడం సరికాదని పేర్కొంటూ, తక్షణమే నిర్మాణాన్ని నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలపై పారదర్శకత కావాలి. 15వ ఫైనాన్స్ కమిషన్, విళినిబిళీ, జల్ జీవన్ మిషన్ వంటి కేంద్ర, రాష్ట్ర పథకాల కింద గ్రామానికి వచ్చిన నిధులు, చేసిన పనులు, చెల్లించిన బిల్లుల వివరాలను గ్రామ సభలో స్పష్టంగా

## రైతన్న మీకోసమే చంద్రన్న నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వినుకొండ,జనవరి5,ప్రభాతవార్త: వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన రైతన్న మీ కోసమే చంద్రన్న 2026 నూతన



క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ కార్యక్రమం పట్టణంలోని కొత్తపేట నందు గల చీఫ్‌విప్ కార్యాలయం నందు సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో చీఫ్‌విప్ జీ.వీ,అర్బన్ బ్యాంకు ఛైర్మన్ శ్రీనివాసయాదవ్,యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణయాదవ్,వ్యవసాయాధికారులు రవికుమార్,యార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. జీ.వీ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు,సాగు వివరాలతో కూడిన ఈ క్యాలెండర్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.

## వైభవంగా శ్రీరామయోగిస్వామి తిరునాళ్ళ మహోత్సవం

నూజెండ్ల,జనవరి5,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరామయోగి స్వామి తిరుణాళ్ళ సోమవారం జరిగింది. వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని పొంగళ్లు చేసి మొక్కులు తీర్చుకునేందుకు పోటెత్తారు. గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాలు,జిల్లాల నుంచి భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో తిరునాళ్లకు విచ్చేయడంతో గ్రామంలో





పండగ వాతావరణం సంతరించుకుంది. తిరునాళ్ళ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన మూడు భారీ విద్యుత్ ప్రభలుపై సాయంత్రం వేళ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రూరల్ సీఐ బ్రహ్మయ్య,ఎస్సై కృష్ణారావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గిస్తూ కూటమి ప్రభుత్వం మరోసారి ప్రజా పక్షపాత నిర్ణయం తీసుకుంది: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, జనవరి5, ప్రభాతవార్త: నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ట్రూ అఫ్ పేరుతో 11 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన ఆర్థిక భారం మోపిందని ఆయన విమర్శించారు. అప్పట్లో ప్రజల కష్టాలు పట్టించుకోని వారు నేడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యుత్ కొనుగోళ్లలో సుమారు రూ.1000 కోట్ల ఆదా సాధించిందని తెలిపారు. ఆ ఆదాను ట్రూ డౌన్ రూపంలో ప్రజల కరెంట్ బిల్లుల్లో తగ్గింపుగా ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారని పేర్కొన్నారు.2024 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీని నూటికి నూరు శాతం అమలు చేశారని, ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయి కూడా అదనపు భారం ప్రజలపై వేయలేదని స్పష్టం చేశారు.గత ఏడాది సెప్టెంబర్‌లో ట్రూ డౌన్ ద్వారా రూ.923 కోట్ల భారాన్ని తగ్గిస్తూ, 2025 నవంబర్ నుంచి ఒక్కో యూనిట్‌పై 13 పైసలు తగ్గింపు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. తాజాగా రెండు రోజుల క్రితం రూ.4,497 కోట్ల ట్రూ అఫ్ భారాన్ని ప్రజలపై మోపకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించే నిర్ణయం తీసుకోవడం చరిత్రాత్మకమని అన్నారు.ట్రూ అఫ్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వం భరించే నిర్ణయింపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఊరట కలిగించే ఈ నిర్ణయంపై రాజకీయ విమర్శలు చేయడం తగదని, 11 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి విద్యుత్ అంశాలపై మాట్లాడే అర్హత లేదని భాష్యం ప్రవీణ్ తీవ్రంగా స్పందించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్పష్టం చేశారు.



## బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా కంటు సాయి

క్రోసూరు, జనవరి 5 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన కంటు సాయిని బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఎంపిక చేశారు. పల్నాడు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య చేతుల మీదుగా నర్సాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు అని కంటు సాయి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాకు ఈ పదవిని ఇచ్చిన పల్నాడు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ గారికి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య గారికి, క్రోసూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాసరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. భారతీయ జనతా పార్టీ విధి విధానాలను అనుసరిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను” అని తెలిపారు.



## క్రోసూరులో విషాదం: నీటి కుంటలో బాలుడి మృతదేహం

క్రోసూరు,జనవరి 5 ప్రభాతవార్త: క్రోసూరు మండలం హసనాబాద్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది ఆరో తరగతి చదువుతున్న షేక్ ఖలీల్ అనే బాలుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. సోమవారం గ్రామ సమీపం లోని నీటి కుంటలో బాలుడి మృతదేహం తేలుతూ కనిపించడంతో స్థానికులు షాక్ కు గురయ్యారు. బాలుడు మరణించే సమయంలో పాఠశాల యూనిఫామ్ లోనే ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహం పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.



## విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్చంపేట జనవరి 5 ప్రభాత వార్త: అచ్చంపేట సెక్షన్ పరిధిలోని 33 కేవీ ఫీడర్లలో షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ పనుల కారణంగా తేదీ: 06012026 (మంగళవారం) ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.

ఈ విద్యుత్ అంతరాయం వల్ల అచ్చంపేట మండలంలోనితల్లచెరువు, పెదపాలెం, మిట్టపాలెం, చల్లగరిక, పుట్లగూడెం, గింజుపల్లి, తడువాయి, మడిపాడు, కేబీ తాండా, జేబీ తాండా గ్రామాల వినియోగదారులు ప్రభావితమవుతారు. అందువల్ల పై గ్రామాల వినియోగదారులందరూ ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖతో సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

వెల్లడించాలని కోరారు. పారదర్శకత పాటించకపోతే సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి పంచాయతీలో జరుగుతున్న అంశాలను వెలుగులోకి తీసుకువస్తామని హెచ్చరించారు.

**ఫ్లెక్సీలపై గ్రామ సభలో వాగ్వాదం**

గ్రామ పంచాయతీ భవనం పైభాగం మరియు రోడ్ల పక్కన రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గ్రామ సభలో చర్చ జరగగా,అధికార పార్టీ నేతలు “ఇది ఎప్పటినుంచో ఫ్లెక్సీలు కట్టుకుంటున్నదే” అంటూ సమర్థించేందుకు ప్రయత్నించడంతో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.

**దీనిపై స్పందించిన షేక్ సైదా కమల్,** గ్రామ పంచాయతీ భవనం ప్రభుత్వ కార్యాలయం తప్ప రాజకీయ పార్టీ కార్యాలయం కాదు. ఇటువంటి చర్యలకు గ్రామ పంచాయతీ అధికారులు అడ్డుపడాల్సిందే” అని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోకపోతే,

ఈ అంశాన్ని జిల్లా స్థాయి అధికారుల వద్దకు తీసుకెళ్లి, చట్టపరమైన చర్యలు జరిగే వరకూ వదలమని ఆయన తేల్చి చెప్పారు.గ్రామంలో నెలకొన్న ఈ సమస్యలు ప్రజల రోజువారీ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్న కమల్, గ్రామ సభలో అన్ని అంశాలపై చర్చించి తక్షణ పరిష్కారాలు చూపాలని సర్పంచ్‌ను కోరారు. ఈ డిమాండ్లకు పలువురు గ్రామస్థులు కూడా మద్దతు తెలిపారు.

## వీబీ జీరామ్‌జీతో ఉపాధికి మరింత గ్యారంటీ: ఎంపీడీఓ, ఏపీఓ

### ఉపాధి కూలీలకు 125 రోజుల పనిదినాలు
### పథకం అమల్లో జవాబుదారీతనం, పారదర్శకత

కారంపూడి, జనవరి 5 ప్రభాతవార్త: వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్‌తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని కారంపూడి ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కట్టా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గ్రామ సచివాలయంలో వీబీ జీరామ్‌జీ పథకంపై గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ – 2047 మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పాత పథకంలో మారునపలు చేసి



పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. కూలీలకు 125 రోజుల ఉపాధి లభిస్తుందన్నారు. దీనిద్వారా ఆదాయం 25 శాతం పెరుగుతుందన్నారు. ప్రజల వలసలను నివారిస్తుందన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రధానంగా ప్రజలకు నీటి భద్రత, గ్రామీణ వసతులు, జీవనోపాధి, వాతావరణ పరిస్థితులను స్థిరీకరించే పనులపై ఈ పథకం దృష్టిపెట్టిందన్నారు. చెరువులు, కుంటల వంటి నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. డేటా ఆధారిత ప్రణాళికల ద్వారా జవాబుదారీతనాన్ని పెంచుతుందన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారాలను విస్తృతం చేయడంతోపాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలునాయక్, పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, ఎన్డీఏ కూటమి నేతలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట రంగస్థలి నూతన కార్యవర్గ ఎన్నిక

నరసరావుపేట మున్సిపాలిటీ, జనవరి 5 ప్రభాతవార్త: స్థానిక స్టేషన్ రోడ్డులోని రంగస్థలం కార్యాలయంలో సోమవారం నరసరావుపేట రంగస్థలి (నటీనట ప్రేక్షక సమాఖ్య) నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. 202627 మరియు 2027 28 ఆర్థిక సంవత్సరాల రెండేళ్ళ పదవీ కాలానికి గాను జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా నల్లపాటి విజయ రామచంద్ర బోస్, ప్రధాన కార్యదర్శిగా ఏ.మధు





కుమార్ మరియు కోశాధికారిగా కనపర్తి సూరిబాబు ఎన్నికయ్యారు. వివరాలను నరసరావుపేట రంగస్థలి అధ్యక్షులు షేక్. మహబూబ్ సుభాని తెలిపారు. పూర్తి కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఈ కార్యవర్గం 2026 ఏప్రిల్ నుండి పదవీ బాధ్యతలు చేపడటారని, ఎన్నికైన నూతన అధ్యక్షులు బోస్ నల్లపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా కపలవాయి విజయ్ కుమార్, మోదుగుల ఆరోగ్యం చౌదరి, కిలారు వేంకట రావు మరియు ఎండి.ఎస్.పాషా వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన రంగస్థలి కార్యవర్గానికి సభ్యులందరూ అభినందనలు తెలిపారు.

## ఆరోగ్య సంరక్షణలో అధ్యయనంపై అవగాహన

నరసరావుపేట టౌన్, జనవరి 5 ప్రభాతవార్త :::ఏఎం.రెడ్డి విద్యాసంస్థలో ఆరోగ్య సంరక్షణలో యంత్ర అధ్యయనం అంశంపై నిర్వహిస్తున్న పది రోజుల వర్క్ షాప్ లో భాగంగా సోమవారం తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ అల్లా ప్రశాంతి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్లా ప్రశాంతి వైద్య చిత్రాల విశ్లేషణ ద్వారా రోగ నిర్ధారణలో ఆధునిక సాంకేతికతల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఎక్స్ రే చిత్రాల అధ్యయనం ద్వారా వ్యాధులను ఖచ్చితంగా గుర్తించడంలో యంత్ర అధ్యయనం పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని చెప్పారు. కేఎల్ యూనివర్శిటీ ప్రో–చాన్సలర్ ప్రొఫెసర్ కే. జగన్నాథ రావు హాజరై, నాడీ సంబంధ వ్యాధులు మరియు రుగ్మతలు, వైద్య పరికరాల సహాయంతో వాటి గుర్తింపు అనే అంశంపై సమగ్రమైన ఉపన్యాసం అందించారు. కళాశాల చైర్మన్ అట్లూరి శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ శాంతి మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆధునిక విజ్ఞానాన్ని విద్యార్థులు అలవరచుకొని సమాజ సేవకు వినియోగించాల్సిన అవసరం ఉందని, పరిశోధన మరియు ఆవిష్కరణల వైపు యువత అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్, అకాడమిక్ డీన్, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాల కోసం ప్రజలు సహకరించాలి: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

రొంపిచర్ల, జనవరి 5 ప్రభాతవార్త : : నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త కుప్పలు లేని గ్రామాలుగా అభివృద్ధి చెందేలా గ్రామ ప్రజలందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామంలో సోమవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ తయారీ ప్రక్రియ మొదలుపెట్టాలని సూచించారు. గ్రామంలో రహదారులు వెంబడి ఉన్న పేడ దిబ్బలను రైతులు స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. గ్రామంలో యువకులంరూ ఓ కమిటీగా ఏర్పడిపారిశుధ్యం మెరుగుపరిచేందుకు చొరవ చూపించాలని పిలుపు నిచ్చారు. గ్రామంలో ప్రతిరోజు ఉదయం చెత్తను సేకరించేందుకు గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ తమ ఇంటి నుండి వచ్చే చెత్తను గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని కోరారు. రైతును రాజులుగా చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యమన్నారు.పట్టాదారు పాసు పుస్తకంపై రాజముద్రే రైతుకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యేచదలవాడ అరవింద్ బాబు తెలిపారు.రొంపిర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరవిందబాబు హాజరై, పాసు పుస్తకాలను రైతులుకి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని పల్లెలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతుల సొంత భూములకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం రైతులు ఆందోళన చెందారన్నారు. రైతులకు చెందిన పొలం గట్లపై కూడా గత అప్పటి ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన హద్దురాళ్లను ఏర్పాటు చేయటం రైతులు మరింత భయాందోళనకు గురయ్యారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు చెందిన పట్టాదారు పాసు పుస్తకాలపై రాజముద్ర ఉండాలని నూతన పాస్ పుస్తకాలు పంపిణీకి రంగం సిద్ధం చేశారన్నారు. రొంపిచర్ల మండలంలో 13104 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. తురిమెళ్ళ రెవిన్యూ డివిజన్ పరిధిలో 1833 రైతులకుపట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. గడచిన ప్రభుత్వంలో గ్రామాల్లోని టీడీపి కార్యకర్తలపై అక్రమంగా గంజాయి, అక్రమ మద్యం కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. గత ప్రభుత్వ అరాచకాలు తట్టుకోలేక కొందరు నాయకులు, కార్యకర్తలు గ్రామాలను విడిచి దూరంగా బ్రతికారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపి శ్రేణులు ప్రశాంతంగా తమ ఇళ్లల్లో ఉంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లెల నాగిరెడ్డి, ఇంటూరు ప్రసాదు, గాడిపర్తి సురేష్, వెంకటరావు, మొండితోక రామారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోటళ్ళు మరియు దాబాల నందు సి.సి.కెమెరాలు తప్పనిసరి: రూరల్ సిఐ కిరణ్

నకరికల్లు, జనవరి 5 ప్రభాతవార్త::మండల పరిధిలో ఉన్న అన్ని ధాబాలు మరియు హోటళ్లను సోమవారం నాడు సత్తెనపల్లి రూరల్ సి.ఐ.కిరణ్,నకరికల్లు ఎస్ఐ సతీష్ పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ పబ్లిక్ సేఫ్టీ (మెజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్–2013, సెక్షన్–3 ప్రకారం తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు సంబంధిత హోటల్ యజమానుకు నోటీసులు జారీ చేయడం జరిగింది.అదేవిధంగా హోటళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం




సేవించడానికి అనుమతి ఇవ్వరాని, చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా చూడాలని హోటల్స్ యజమానులకు చెప్పారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగిన యెడల యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.ఈ తనిఖీల నందు సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్ ,నకరికల్లు ఎస్ఐ సతీష్ మరియు నకరికల్లు పోలీస్ స్టేషన్ సిబ్బందిపాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఆఫర్లను సద్వినియోగం చేసుకోండి : డి.ఈ

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త :: భారత సంచార నిగమ్ లిమిటెడ్ ( బిఎస్ఎన్ఎల్) అందిస్తున్న ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ ఇంజనీర్ గుంటుపల్లి చంద్రశేఖర్ కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడారు. ప్రతి ఏడాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లనుప్రకటిస్తుందన్నారు. 2026 నూతన సంవత్సరం సైతంవినియోగదారుల కోసం ఫ్రీడమ్ ప్లాన్ ను అమలు చేస్తుందన్నారు. కేవలం ఒక్క రూ. 1 రూపాయితో 30 రోజుల వ్యాలిడిటీ కలిగిన ప్లాన్ తో అపరిమిత కాలింగ్ రోజుకు 2జి డేటా రోజుకు 100 మెసేజీలు వినియోగదారులు పొందవచ్చు అన్నారు. బిఎస్ఎన్ఎల్ ఈ సిమ్ కార్డును పూర్తి ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ ఆఫర్ ఎం.ఎన్.పి వినియోగదారులకు కూడా వర్తిస్తుందన్నారు. సిమ్ కార్డు కావలసినవారు తమ దగ్గరలోని బిఎస్ఎన్ఎల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని డివిజనల్ ఇంజనీర్ చంద్రశేఖర్ సూచించారు /

# పల్నాడు జిల్లా వార్త



## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి రవాణా మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణ బాబు

నరసరావుపేట క్రైమ్, జనవరి 5 ప్ర భాత వార్త ::రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రవాణా మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి కృష్ణ బాబు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని రోడ్డు సేఫ్టీ ఎం. జి.ఓ స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కనకదుర్గ పద్మజ తయారు చేసిన రోడ్డు భద్రత




అవగాహన పోస్టర్లను సోమవారం రాష్ట్ర సెక్రటరియేట్ లో రవాణా రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి కృష్ణ బాబుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ యొక్క జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా స్టేట్ హోల్డర్స్ స్వచ్ఛంద సంస్థలు విస్తృత స్థాయిలో వారి వారి ప్రాంతాల్లో ప్రచారం చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి థింక్ రోడ్డు సేఫ్టీ మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. హెల్మెట్ ధరించే వాహనం నడపాలని, సీట్ బెల్ట్ ధరించి వాహనంలో ప్రయాణం, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సహాయం చేయాలి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని తదితర అంశాలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు, రోడ్ సేఫ్టీ ఎన్జీవో సభ్యులు కోటేశ్వరరావు, బంగారయ్య, బాజీ నాథ్ పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛ సంక్రాంత్రి గ్రామసభ

నరసరావుపేట జనవరి 5 ప్రభాతవార్త :: మండలంలోని జొన్నలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి అధ్యక్షతన స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ నిర్వహించారు. సభలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త దిబ్బలు గుర్తించి తొలగించాలని



ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించి చర్యలు తీసుకుంటుందని వివరించారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు సిబ్బంది పన్నుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. గ్రామస్తులు పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. సో మిత్వా సర్వే గురించి తెలియజేశారు. అదేవిధంగా వి బి జి రామ్ జి పథకం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో పర్యటించి మౌలిక వస్తువులపై ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలను వైయస్సార్సీపి ప్రభుత్వం దోపిడీ చేసింది : టిడిపి జిల్లా అధ్యక్షులు

నరసరావుపేట,జనవరి 5 ప్రభాతవార్త ::: గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలో అనిశ్చితి,ఆర్థిక దోపిడీ ఏర్పడిందని టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైయస్సార్సీపి విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. వారి హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి,దాదాపు 32 వేల కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు.రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత మాదన్నా



రు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభించడం రాష్ట్రానికి శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జానర్దన్ బాబు, జిల్లా పార్టీ కార్యదర్శి గఫర్, జిల్లా పార్టీ ట్రెజరర్ తిరుమలకొండ నరసింహారావు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, పట్టణ మైనారిటీ అధ్యక్షులు బడే బాబు, కార్యదర్శి అల్లా భక్షు, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ ను కలిసిన షేక్ జాన్ సైదా :** జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ను సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ తరపున తమ సంపూర్ణ సహకారం అధికారులకు ఉంటుందని షేక్ జాన్ సైదా పేర్కొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే

నరసరావుపేట,జనవరి 5 ప్రభాతవార్త ::స్థానిక నరసరావుపేట నియోజకర్గ టిడిపి కార్యాలయంలో సోమవారం పట్టణంలోని 8 వ వార్డుకు చెందిన షేక్. షాహిదాకి, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేతుల మీదగా సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సమైక్య అధ్యక్షురాలు షేక్. అఖిల, ఐటిడిపి మస్తాన్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే అరవింద్ బాబు.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు



నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నాడు స్థానిక గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 57 రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అప్పటి వైసిపి ప్రభుత్వం అక్రమ ఎమ్మెల్యే అరవింద బాబు, పలువురు టిడిపి శ్రేణులపై కేసులు బనాయించింది. అప్పుడు నమోదైన అక్రమ కేసులలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే అరవింద బాబు స్థానిక ఒకటవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుకు విచారణ నిమిత్తం హాజరయ్యారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని అక్రమ కేసుల నుండి త్వరలో బయటపడతానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

## జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు

రొంపిచర్ల,జనవరి 5 ప్రభాతవార్త ::రెవెన్యూ క్లినిక్ లు సమర్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. "రెవెన్యూ క్లినిక్" కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని కలెక్టర్ ప్రకటించారు. కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను కలెక్టర్ సోమవారం



పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనంతరం రెవెన్యూ క్లినిక్ లలో ఏర్పాటుచేసిన నాలుగు శిబిరాలను పరిశీలించారు.

## జగన్ అవినీతితో పతనమైన విద్యుత్ రంగానికి చంద్రబాబు ఊపిరిపోశారు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జనవరి 5, ప్రభాతవార్త: జగన్ అవినీతితో చీకట్ల పాలైన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని చంద్రబాబు కేవలం 18 నెలల్లోనే గాడిన పెట్టారు. వైసీపీప్రభుత్వ అవినీతిగాలికోసి పతనావస్థకు చేరిన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు చంద్రబాబు అందించిన చికిత్సే ఊపిరిపోసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిననాడు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పూర్తిగా తగ్గిస్తానని వాగ్దానం చేసిన జగన్.. ఐదేళ్లలో ఏకంగా 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేలకోట్ల భారం మోపాడు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థల పనితీరును నీరుగార్చాడు, కమీషన్ల కక్కుర్తితో విద్యుత్ కొనుగోళ్ళు, నిర్వహణలో అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించాడు. జెన్ కో వంటి ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేశాడు. మూర్ఖపు నిర్ణయాలతో, సొంత ఆదాయమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షలకోట్ల అప్పులభారం వేశాడు. కరోనా కాలంలోనూ పేద, మధ్యతరగతి వర్గాలపై విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. వాడకం తగ్గినా ఫిక్స్ డ్ ఛార్జీలు, స్లాబ్ ల మార్పు పేరుతో దోచుకున్నాడు. రూ.4,498 కోట్ల ఛార్జీల భారాన్ని తగ్గించాలన్న చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడుతూనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. విద్యుత్ ఛార్జీలు పైసా కూడా పెంచబోమన్న మాటకు కట్టుబడటంతో పాటు.. నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తున్నారు. ప్రజలికిచ్చిన మాటకు కట్టుబడిన చంద్రబాబు..వైసీపీ ప్రభుత్వం వారిపై మోపిన రూ.4,498కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.ఆక్వా రైతులకు రాయితీలు.. సోలార్ విద్యుత్ ప్రోత్సాహకాల్లో భాగంగా ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు సబ్సిడీలు 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటినుంచి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు తప్ప.. ట్రూ డౌన్ లు లేవు. కానీ నేడు చంద్రబాబు తొలిసారి ప్రజలకు ట్రూ డౌన్ ను పరిచయం చేశారు. నవంబర్ నుంచి వినియోగించే విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గిస్తూ ట్రూ డౌన్ ను రాష్ట్రప్రజలకు సంక్రాంతి కానుకగా అమల్లోకి తీసుకొచ్చారు. అదే విధంగా పారిశ్రామిక, వ్యవసాయరంగానికి విద్యుత్ రాయితీలు అందించారు. జగన్ ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.3.50పైసలకు అందిస్తే, కూటమిప్రభుత్వం దానిలో రూ.1.50పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. యూనిట్ రూ.2లకే ఆక్వారైతులకు అందిస్తోంది. జగన్ కమీషన్ల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా యూనిట్ విద్యుత్ ను రూ.5.19 పైసలకు కొనుగోలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడ్డాక యూనిట్ రూ.4.70పై.ల కొనుగోలుకు చేస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా అధికంగా రెన్యూబుల్ఎనర్జీ ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తూనే, సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తిని కూటమిప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సోలార్ పవర్ ను ప్రోత్సహించే క్రమంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తోంది. బీసీలకు కేంద్రమిచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు చెల్లిస్తోంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట

చిలకలూరిపేట, జనవరి 5, ప్రభాతవార్త: చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 630 గంటల నుంచి 800 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 35 వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను



కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మద్దిబోయిన శివ , భీమవరపు సుబ్బారావు , 8 వ క్లస్టర్ ఇంచార్జీ ముల్లా కరీముల్లా , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , యూనిట్ ఇంచార్జీ ఇనగంటి జగదీష్ , వడితే అంజి నాయిక్ , గట్టుపల్లి మాణిక్యరావు , నరవర్య బాలాజీ , గోల్డ్ సుభాని , పట్టణ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ముస్తఫా , శిఖ నాగరాజు , 35 వార్డ్ పార్టీ అధ్యక్షులు శివ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బాణావతు శివ నాయక్ , కొండా వీరయ్, ఫిలా సముద్రేశ్వరరావు , మూడవతు స్వామి , నాయక్ , రఘు , వి. కనికరం , కురిచేడి సుబ్బారావు ,కోటయ్య చౌదరి, అవ్వరు సత్యం , వడితే దిబ్బ నాయక్ , 34 వార్డు సభ్యులు జంగా సురేష్ , నంబూరి అంజి, బాణావతు చిన్న నాయక్ , శామ్యూల్ జాను , అఖిలా భాయి , శ్రీకాంత్, అన్నలదాసు తులసమ్మ , అబ్దుల్లా , తదితరులు పాల్గొన్నారు.

## వెంకట భాగ్యలక్ష్మి రైస్ మిల్లును తనిఖీ చేసిన కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్టులు

చిలకలూరిపేట, జనవరి 5, ప్రభాతవార్త: స్థానిక సిఆర్ క్లబ్ రోడ్డు మలుపులో ఉన్న వెంకట భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుంచి వచ్చే దుమ్ము, ధూళి వలన స్థానికంగా నివాసం ఉండేవారు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రజాధర్బాల్లో స్థానికులు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్ లో ఫిర్యాదు నమోదు కావడంతో సంబంధిత అధికారులు కాలుష్య నియంత్రణ మండలి పొల్యూషన్



బోర్డ్ అధికారులకు ఈ ఫిర్యాదును బదిలీ చేశారు. కాగా సోమవారం గుంటూరు నుంచి ఈ సమస్యను విచారించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్టులైన ఎడ్లపల్లి అనిల్, లాలిత్య తదితరులు వెంకట భాగ్యలక్ష్మి రైస్ మిల్ వద్దకు చేరుకొని ముందుగా స్థానికులతో సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైస్ మిల్ లోపలికి వెళ్లి రైస్ మిల్ యజమానితో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అనుమతి పత్రాలను రైస్ మిల్ యజమాని వారి కోరారు. అంతేకాకుండా రైస్ మిల్లు ను పరిశీలించి కొన్ని సూచనలు కూడా వారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్కు సంబంధించిన పత్రాలు పరిశీలించిన తర్వాతనే తగ రిపోర్టు ఇవ్వటం జరుగుతుందని, ఆ పత్రాలు రైస్ మిల్ యజమాని రెండు రోజుల్లో పొల్యూషన్ బోర్డుకు అందజేస్తామని చెప్పడం జరిగిందని, సంబంధిత పత్రాలు పరిశీలించి రిపోర్ట్ తయారుచేసి ఉన్నత అధికారులకు సమర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. స్థానికులు ఆవేదన కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్టులతో స్థానికులు వారి గోడు వెళ్ళబోసుకున్నారు. చిన్నపిల్లలకు ఎలర్జీ, దగ్గు, ఆయాసం వస్తున్నాయని, గృహాలన్నీ దుమ్ము దులితో నిండిపోతున్నాయని, మున్సిపల్ అధికారులకు, ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని, రైస్ మిల్ యజమాని రోడ్ కూడా ఆక్రమించి వ్యాపారం చేస్తున్నప్పటికీ అడిగిన అధికారులు కూడా లేరని, తనకున్న పలుకుబడితో అధికారులు మభ్యపెడుతున్నారని, లక్షలు వెచ్చించి గృహాలు నిర్మించుకున్నామని, కానీ ఇంటిలో నివాసం ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైస్ మిల్లుకు పొట్టు గది వేరేగా ఉండేదని, దానిని ఇతరులకు విక్రయించడంతో సమస్యలు మొదలయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి దీనిపై పూర్తిగా విచారణ చేసి మాకు న్యాయం చేయాలని స్థానికులు వారిని కోరారు.

## నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

చిలకలూరిపేట, జనవరి 5, ప్రభాతవార్త: స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ(గార్డ్స్) ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు ప్రక్కన నిద్రించే నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ




జరిగింది. అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న అనాథలకు నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏ.ఎస్పై దాసు కార్యక్రమంలో పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాశ్రయులను ఆదుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. గత ఐదేళ్ల నుండి గార్డ్స్ సంస్థ ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. మరో అతిథి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రోగ్రాం అధికారి తలతోటి వినయ్ కుమార్ మాట్లాడుతూ గార్డ్స్ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలకు సంబంధించినవే కాకుండా మానవీయ కోణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. దాదాపు 40 మందికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు, వడ్లన చంద్రం, కుల్లి రాజా, ఇనగంటి నాగరాజు జెర్రిపోతుల బుల్లిబాబు, రవి, సెల్ షాప్ రామకృష్ణ,తదితరులున్నారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

చిలకలూరిపేట, జనవరి 5, ప్రభాతవార్త: ఈనెల 7వ తేదీన చిలకలూరిపేటలో జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండిసిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 7వ తేదీన చిలకలూరిపేటలో జరుగు బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఐ కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి నూరు సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ వంద సంవత్సరాల కాలంలో భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత సిపిఐకే దక్కుతుందని ఆయన అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల మాట్లాడుతూ దున్నేవాడికి భూమి ఉండాలని పేద దళిత మైనార్టీ వెనుకబడిన వర్గాల రక్షణ కోసం ఎన్నో భూపోరాటాలు చేరిసిన చరిత్ర సిపిఐదని కొనియాడారు. ప్రస్తుత కాలంలో రాష్ట్రంలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడంలో సిపిఐ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. కాబట్టి ఈ నెల 7వ తేదీన జరుగు బహిరంగ సభకు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిస్త్రీ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని,సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బొంత ధనరాజు, వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి ఏలికా శ్రీనివాసరావు,నాయకులు వరహాలు, మల్లికార్జున్ ,నానా,నన్నే తదితరులు పాల్గొన్నారు.

